# తటస్థుల చేరికతో పెరుగుతున్న బీఆర్ఎస్ బలం

• మంత్రి తలసాని సమక్షంలో పార్టీలో చేరిన సనత్‌నగర్, జెక్‌కాలనీల మహిళలు



మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్ చేరిన సనత్‌నగర్‌కు చెందిన మహిళలు

అమీర్‌పేట్, అక్టోబర్ 25 : ఎన్నికలు ఏవైనా తటస్థుల ఓట్లు ఎంతో కీలకమైనవి. ఏదో ఒక పార్టీ పట్ల అభిమానాన్ని చాటుతూ చాలామంది ఓట్లు వేస్తుంటారు.. అయితే తటస్థులు మాత్రం అప్పటివరకు జరిగిన అభివృద్ధి, తాజా రాజకీయ పరిస్థితులపై ఒక అంచనాకు వచ్చి తమ ఓటు ఎవరికి వేయాలని ఆలోచన చేస్తుంటారు. అటువంటి ఓట్లు ఏ పార్టీకైనా ఎంతో కీలకమని చెప్ప వచ్చు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చొరవతో సనత్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న పలువురు తటస్థులు తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించేందుకు సమాయత్తమవుతున్నారు.

సనత్‌నగర్, జెక్‌కాలనీలకు చెందిన పలువురు మహిళలు మంత్రి తలసాని చేపట్టిన అబివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకునేందుకు ముందుకు వచ్చారు. ఎవరి ప్రమేయం లేకుండానే బుధవారం ఉదయం వారంతా మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసానికి చేరుకుని ఆయన్ను కలిశారు. తామంతా మద్దతుగా నిలిచి వచ్చే ఎనికల్లో బీఆర్ఎస్ గెలుపులో భాగస్వాములమవుతామని మంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వారిలో జెక్‌కాలనీకి చెందిన హైమ, స్వరూప, హరిత, సుమ, భాగ్యలత, అమరావతి, జ్యోతి, శ్రీలత, లక్ష్మి, వాణి, భారతి, సింధు తదితరులు ఉన్నారు. రాజకీయాలతో సంబంధం లేని పలువురు మహిళలు, వయోధికులు బీఆర్ఎస్‌కు మతమ మద్దతు తెలిపేందుకు ముందుకు వస్తుండటం బీఆర్ఎస్ బలాన్ని పెంచుతున్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**వయోధికులు సైతం..**

సనత్‌నగర్, అమీర్‌పేట్ డివిజన్లకు చెందిన వయోధిక సంఘాల ప్రతినిధులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ మద్దతు తెలిపారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారధి నేతృత్వంలో రెండు డివిజన్లకు చెందిన వయోధిక పైరులు బేషరతుగా తమ మద్దతు తెలిపేందుకు ఇటీవలే మంత్రిని కలిశారు. వయోధికుల సంక్షేయానికి మంత్రి పెద్ద పీట వేస్తున్నారని, సంఘాల కార్యకాలాపాలకు అన్ని విధాలా చేయూతనందిస్తున్న మంత్రికి స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు.



మంత్రికి మద్దతు తెలుపుతున్న వయోధికులు

# సమస్యలను పరిష్కరించా.. ఆశీర్వదించండి..

• ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



హారతి ఇస్తూ మంత్రికి మద్దతు తెలుపుతున్న బస్తీ వాసులు

బేగంపేట్ అక్టోబర్ 25: సనత్‌నగర్ నియోజకవర్గంలో తన దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించాను.. మిగిలిన వాటిని కూడా పరిష్కరించేందుకు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రజలను కోరారు. బుధవారం నియోజకవర్గంలో తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సనత్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని మంజు టాకీస్, ఆవులమంద, నాగన్న దేవుడి, కళాసీగూడ, బర్దన్ కాంపౌండ్, కండోజీ బజార్‌ల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, మంగళహారతులతో స్థానికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు మంత్రికి ఘనస్వాగతం పలికారు. స్థానికులు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ శాలువాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. 50 ఏండ్ల నుంచి ఎన్నో సమస్యలతో గోస పడుతున్న సనత్‌నగర్ నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తు చేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించిన విషయాన్ని ప్రజలకు వివరించారు. 2014కు ముందు నియోజకవర్గ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసినట్టు వివరించారు. నూతన రిజర్వాయర్లను నిర్మించి తాగునీటి సమస్యను పరిష్కరించినట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దానని, మరోసారి గెలిపిస్తే మిగిలిన పనులు కూడా చేపడతానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకుడు తలసాని సాయికిరణ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు అరుణగౌడ్,కిరణ్మయి, మల్లికార్జున్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు, అనంద్‌పాటిల్, కిశోర్‌కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీబస్తీలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ

• పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ • బస్తీవాసులు ఐక్యంగా ఉండాలని సూచన



పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



పెద్ద ఎత్తున హాజరైన హమాలీబస్తీ వాసులు

బన్సీలాల్‌పేట్/అడ్డగుట్ట, అక్టోబర్ 25 : పద్మారావునగర్‌లోని హమాలీబస్తీలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో బస్తీవాసుల చిరకాల వాంఛ అయిన బొడ్రాయి ఏర్పాటుతో బస్తీలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఫేజ్-1, ఫేజ్-2 బస్తీలకు చెందిన వెయ్యి కుటుంబాలు ఐక్యంగా పూజలకు హాజరు కావడం విశేషం. ముందుగా చండీహోమం నిర్వహించారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. బస్తీ ప్రజలు క్షేమంగా ఉండాలని ఆశీర్వదించారు. ముఖ్య అతిథులుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, మెట్టుగూడ కార్పొరేటర్ ఆర్.సునీత, బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్‌గౌడ్, నాగులూరి సాయిబాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ స్వయం పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. హమాలిబస్తీ ప్రజలకు తాము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానన్నారు. సీఎం కేసీఆర్ హమాలీబస్తీని సందర్శించారని, ఇక్కడి ప్రజల అవస్థలు చూసి చలించిపోయారని, పేదల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించాలని ఆయన సూచించారని పేర్కొన్నారు. త్వరలోనే అందరూ ఏకాభిప్రాయానికి వస్తే అందరికీ రెండు పడక గదుల ఇండ్లు వస్తాయని చెప్పారు. వైద్యం ఖరీదు కావడంతో పేదల కోసం బస్తీ దవాఖాన ఏర్పాటు చేశామని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే బొడ్రాయి ఏర్పాటు ఇప్పుడు నగరంలో కూడా జరుగుతుండటం శుభసూచకమన్నారు. బస్తీ వాసులు ఐకమత్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, ఎం. సురేశ్, హరిచారి, సుధాకర్‌రెడ్డి, బస్తీ అధ్యక్షుడు సుభాశ్, యాదగిరి,అంజయ్య, సత్యనారాయణ, రవి, నర్సింగ్, కౌసల్య, దుర్గ, కుషాల్, శ్యామ్, వెంకటేశ్, రాములు, శ్రీను, రాజు, శివభార్గవ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 27 నుంచి 'మహిళల ఆరోగ్య సంరక్షణ'పై అంతర్జాతీయ ఆయుర్వేద వైద్య సదస్సు

వెంగళరావునగర్, అక్టోబర్ 25 : మహిళల ఆరోగ్య సంరక్షణపై అంతర్జాతీయ ఆయుర్వేద వైద్య సదస్సు ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు సదస్సు జరగనుందని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద ప్రసూతి స్త్రీ నిపుణురాలు డాక్టర్ సులోచన అరిగె బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్ర, కోల్హాపూర్ లోని శివాజీ విశ్వవిద్యాలయంలో ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు దేశ నలుమూలల నుంచే కాకుండా పలు దేశాల నుంచి మహిళా వైద్యులు, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొనన్నారు. ఈ సదస్సుకు ఎర్రగడ్డ ప్రభుత్వం ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ జ్ఞానేశ్వర్‌రెడ్డి, డాక్టర్ పి.యశోద, డాక్టర్ సునీత జోషి, పలువురు వైద్యులకు ఆహ్వానం అందిందని.. సదస్సులో పాల్గొని ఆయుర్వేద వైద్యంపై ప్రసంగిస్తారని తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ప్రణాళికలు

• జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి

జూబ్లీహిల్స్,అక్టోబర్ 25 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పోలింగ్ స్టేషన్లలో పూర్తిస్థాయి భద్రత చర్యలు చేపడుతున్నామని సికింద్రాబాద్ ఆర్డీఓ, జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌లను అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ స్టేషన్లలో నిఘా పెంచేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ప్రచారం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లతో పాటు వీడియో సర్వైలెన్స్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో 32 మంది సెక్టోరియల్ ఆఫీసర్లతో పాటు సుమారు 100 మంది అధికారులను నియమించినట్లు తెలిపారు. ఒక్కో ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో పాటు ఒక సెక్టోరియల్ ఆఫీసర్ టీమ్‌లో నలుగురు చొప్పున పోలీసుల బృందం విధులు నిర్వహిస్తుందని తెలిపారు.

దేవాదాయ-ధర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం
**శ్రీ వీర హనుమాన్ దేవాలయం**
ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, Email: svhtsproad@gmail.com

Ref. No. 4/SVHT/2023, **బహిరంగ వేలం ప్రకటన** తేది: 25-10-2023

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, శ్రీ వీర హనుమాన్ దేవస్థానం, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్ ప్రాంగణనందు వ్యాపారం చేసుకొనుటకు వీలగు షాపులు (3) సం||ల కాలపరిమితికి లీజుకు ఇచ్చుటకుగాను బహిరంగ వేలం **తేది: 04-11-2023 రోజున శనివారం మ|| 02.00 గంటలకు** దేవస్థానయందలి మండపంనందు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున, ఆసక్తిగలవారు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతి సమర్పించి ఆలయ షరతులకు లోబడి ఇట్టి వేలంలో పాల్గొనగలరని కోరుచున్నాము.

| క్ర.సం. | వేలం వివరములు | వేలం పాట కాలపరిమితి | డిపాజిట్ |
|---|---|---|---|
| 1 | షాపు నెంలు. 8, 9, 10 | 10-11-2023 to 09-11-2026 | 50,000 |
| 2 | షాపు నెం. 6 | 10-12-2023 to 09-12-2026 | 50,000 |

ఇతర వివరాలకు కార్యాలయములో సంప్రదించగలరు.
సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ వీర హనుమాన్ దేవాలయం, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్.